మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition



నీ లెక్కలు సరే.. మా ఫీజులెక్కడ?

ఫీజులు కట్టమంటే.. ట్వీట్లతో గాలి కబుర్లేంటి లోకేశ్?

చినబాబును దులిపేస్తున్న నెటిజన్లు, విద్యార్థులు

వైయస్ జగన్‌కు కౌంటర్ ఇవ్వబోయి ఇరుకున్న నిక్కర్ మంత్రి

- లోకేశ్ 'ఫ్యాక్ట్ షీట్'కు కామెంట్లలో ప్రశ్నల వర్షం
- మా ఖాతాల్లో జమ కాలేదు.. మీ లెక్కల్లో ఎలా చేరాయి?
- సోర్స్ ఎక్కడ? జీవోలు ఏవి? అధికారిక పత్రమేనా?
- రూ.5 వేల కోట్లు చెల్లించామంటున్నారు.. మా బకాయిలెందుకు తీరలేదు?
- చాట్‌జీపీటీతో తయారు చేశారా?, ఎక్సెల్ పట్టిక సరే.. సోర్స్ ఏది?
- జీవోలు, జమ వివరాలు చూపగలరా?
- రెండున్నరేళ్లుగా ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్.. ఎప్పుడు చెల్లిస్తారు?
- చదువు పూర్తయినా చేతికి రాని సర్టిఫికెట్లు.. ఫీజుల కోసం ఇంకెన్నాళ్లే ఎదురుచూపులు?
- 2026–27 చెల్లింపులు చూపించారు.. సంబంధిత జీవోలు ఎక్కడ?
- జ్ఞానభూమి స్క్రీన్‌షాట్లతో బకాయిలను చూపించిన నెటిజన్లు
- జగన్‌పై విమర్శలు కాదు.. విద్యార్థుల ఫీజులు చెల్లించే తేదీ చెప్పాలని డిమాండ్

రెండున్నరేళ్లుగా ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి వేధిస్తున్న చంద్రబాబు సర్కార్‌పై తాజాగా వైయస్ జగన్ ట్వీట్‌తో ప్రశ్నించారు. వెంటనే ఫీజు బకాయిలు రాక విద్యార్థులు అత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో వైయస్ జగన్‌కు మంత్రి లోకేష్ కౌంటర్ ఇవ్వబోయి ఓ ట్వీట్ చేశారు. అధికారిక సమాచారం లేకుండా, జీవో నంబర్లు లేకుండా, ఎంత సొమ్ము బకాయిలు పెట్టారన్న వివరాలు లేకుండా తూతూమంత్రంగా ఓ పీపీటీ రెడీ చేసుకుని దాన్నే ట్వీట్‌కు జతచేశారు. దీనిపై నెటిజన్లు, విద్యార్థులు తీవ్రంగా స్పందించారు. లోకేష్‌కు చుక్కలు చూపించారు. కామెంట్లతో హోరెత్తించారు. వేల కోట్ల బకాయిలు పెట్టిందేగాక ఫేక్ మాటలు, గాలికబుర్లతో ఇలాంటి ట్వీట్లు వేయడమేంటని దుమ్మెత్తిపోశారు.

- మిగతా 2,3 పేజీల్లో..